بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 29.11.2024 (Telugu)**

# హుదైబియా శాంతి ఒప్పంద నేపథ్యంలో
# మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 29.11. 2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. హుదైబియా శాంతి ఒప్పంద ప్రస్తావన జరుగుతుండెను. దీని మరిన్ని వివరాలను నేడు ప్రస్తావింతును. ఈ సందర్భంన అనుచరులు పహారా కొరకు డ్యూటీలు ఇచ్చిరి. ఈ విషయం గురించి ఇట్లు ప్రస్తావన లభిస్తుంది. రాత్రి పూట పహారా ఇవ్వాలని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. కావున ప్రతి రోజు ముగ్గురు అనుచరులు వంతులవారీగా డ్యూటీలు ఇస్తుండేవారు.

ముస్లింలలోని కొందరు వ్యక్తులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతితో మక్కాలో ప్రవేశించిన ప్రస్తావన కూడ లభిస్తుంది. వీరు హజ్రత్ ఉస్మాన్ (రజి) శరణులో మక్కాలో ప్రవేశించిరి. రహస్యంగా ప్రవేశించారని కూడ అంటారు. ఈ ముస్లింల గురించి ఖురైష్‌కు తెలియగా వీరిని పట్టు కొనిరి. అటు తమ సహచరులను హజ్రత్ ముహమ్మద్ బిన్ సల్మ (రజి) బంధించిన విషయం కూడ ఖురైష్‌లకు తెలిసెను. అప్పుడు ఆయుధాలు ధరించిన ఖురైష్‌ల ఒక బృందం ముస్లింలపై దాడి చేసెను. వారు బాణాలు, రాళ్లు విసురుతుండిరి. అన్యారాధకుల 12 మంది ప్రధాన సవారులను ముస్లింలు బంధించిరి. ముస్లింలలో హజ్రత్ ఇబ్నె జునైమ్ (రజి) అమరులైరి. బాణాలతో కొట్టి ఖురైష్ వారిని హతమార్చిరి.

అనంతరం ఖురైష్ మరొక బృందంను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు పంపెను. వారిలో సుహైల్ బిన్ అమర్ కూడ ఉండెను. దూరం నుండే అతణ్ణి చూడగానే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. సుహైల్ ద్వారా మీ సమస్య సులభమయ్యెను. అతడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకోగానే ఇట్లనెను. మీ సహచరులు అనగా హజ్రత్ ఉస్మాన్ (రజి) మరియు ఇతర పది మంది అనుచరులను బంధించిన, మాలోని కొందరు వ్యక్తులు మీతో పోటీ పడిన విషయంలో మాలోని బుద్ధిమంతుడెవడు పాల్గొనలేదు. ఈ విషయం మాకు తెలియగా మాకు చాలా బాధ కలిగింది. దీని గురించి మాకెలాంటి సమాచారం లేదు. మాలోని దుష్టులు ఆ పనికి పాల్పడ్డారు. అందుకే రెండు సార్లు మీరు బంధించిన మా మనుషులను మా వద్దకు తిరిగి పంపండి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా సహచరులను మీరు నా వద్దకు పంపనంత వరకు నేను మీ మనుషులను పంపను. బదులుగా వారిట్లనిరి. మేము వారందరిని విడుదల చేస్తాము. ఫలితంగా హజ్రత్ ఉస్మాన్ (రజి)తో పాటు మిగతా పది మందిని ఖురైష్ తిరిగి పంపించిరి. బదులుగా మహా ప్రవక్త సల్లల్లాహు

అలైహి వసల్లం కూడ వారి మనుషులను విడుదల చేశారు.

ఇంతకు ముందు ప్రస్తావించినట్లు హజ్రత్ ఉస్మాన్ (రజి)ను అవిశ్వాసులు పట్టుకున్నారు. ఈ వార్త మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అందినప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో ఒక బైఅత్, ప్రతిజ్ఞ తీసుకున్నారు. దానిని 'బైఅతె రిజ్వాన్' అంటారు. ఈ బైఅత్ పరిస్థితి ఖురైష్‌కు తెలిసినప్పుడు వారు చాలా భయాందోళనకు లోనయ్యారు. వారిలోని బుద్ధిమంతులు ఇట్లు అభిప్రాయపడిరి. సంధి కుదుర్చుకొనుట మంచిది. అనగా ఇట్లు సంధి కుదుర్చుకోవలెను. ఈ సంవత్సరం మీరు తిరిగి వెళ్లండి, వచ్చే సంవత్సరం వచ్చి మక్కాలో మూడు రోజుల వరకు ఉండవచ్చును. కాని ఒక సవారీకి అనివార్యమైన ఆయుధాలు అనగా కోశంలో పెట్టిన ఖడ్గాలు, విల్లులు తప్ప ఏమియును మీ వద్ద ఉండకూడదు.

హుదైబియా ఒప్పందం గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. సుహైల్ వచ్చి రాగానే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లనెను. రండి! సుదీర్ఘ చర్చను ప్రక్కకు పెట్టండి! మేము ఒప్పందం కొరకు సిద్ధంగా ఉన్నాము. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మేము కూడ సిద్ధంగా ఉన్నాము. ఇలా చెప్పిన తర్వాత వారు సల్లల్లాహు అలైహి వసల్లం తమ కార్యదర్శి హజ్రత్ అలీ (రజి)ను పిలిపించిరి. షరతుల గురించి అప్పటికే సాధారణ చర్చ జరిగినందున వివరాలు ఒప్పందం వ్రాస్తున్నప్పుడే మాట్లాడుకోవలసి ఉండెను. అందుకే లేఖకుడు రాగానే వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. వ్రాయుము! కావున బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్ నుండి మొదలు పెట్టెను. సుహైల్ ఎలాగూ సంధికి సిద్ధంగా ఉండెను. కాని ఖురైష్‌ల హక్కుల రక్షణ, మక్కా వాసుల గౌరవం కొరకు అతడు జాగ్రత్తగా ఉండదలచెను. అందుకే అతడు అరబ్ ఆచారం మేరకు 'బిఇస్మిక అమూతు' వ్రాయాలని పట్టుబట్టెను. రెండవ వైపు ముస్లింలకు కూడ జాతీయ గౌరవం, ధార్మిక స్వాభిమానం సవాలు ఉండెను. ఈ మార్పుపై వారు కూడ వెంటనే ఆందోళన చెందుతూ ఇట్లనిరి. మేము తప్పకుండా బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్ వ్రాస్తాము. ఇందులో ఎలాంటి అభ్యంతరం లేదని తెలుపుతు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలు మౌనం దాల్చేటట్లు చేసి, సుహైల్ చెప్తున్న విధంగా వ్రాయండని ఆదేశించిరి. ఈ ఒప్పందంను ముహమ్మద్ దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వ్రాయిస్తున్నాడని వ్రాయండని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. వెంటనే సుహైల్ నిలువరిస్తు "దైవ ప్రవక్త!! అనే పదం మేము వ్రాయనివ్వం. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మీరు అంగీకరించినా అంగీకరించక పోయినా నేను దైవ ప్రవక్తను. కాని నేను అబ్దుల్లాహ్ కుమారుడను కూడ. కావున ఇలాగే వ్రాయండి. ఇచట వారి సల్లల్లాహు అలైహి వసల్లం లేఖకుడు హజ్రత్ అలీ (రజి) విశ్వాస స్వాభిమానం గురించి ప్రస్తావన కూడ లభిస్తుంది. వారు (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పేరు తర్వాత ఉన్న దైవ ప్రవక్త పదాలను కొట్టివేయుటకు ఇష్ట పడలేదు. కావున స్వయంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పదాలను కొట్టి వేసిరి.

ఈ సందర్భంగా హజ్రత్ ఉమర్ (రజి) ఉత్సాహం, ఉద్రేక ప్రస్తావన కూడ లభిస్తుంది. హజ్రత్ అబూబకర్ (రజి) సద్గుణాల ప్రస్తావనలో హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) కూడ ఈ సంఘటనను ఇట్లు ప్రస్తావించారు. ఒకసారి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఉద్దేశించి ఇట్లనిరి. నేను మీకు చాలా ఆదేశాలనిచ్చాను. కాని మీలోని అతి వినమ్రులలో కూడ కొన్ని సార్లు ప్రతిఘటన స్ఫూర్తిని చూశాను. కాని అబూబకర్‌లో ఇటువంటి స్ఫూర్తిని నేనెన్నడు చూడలేదు.

హుదైబియా శాంతి ఒప్పందం గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఇట్లు వ్రాశారు. మొత్తమ్మీద చాలా వాదోపవాదాల తర్వాత ఈ ఒప్పందం చివరి దశకు చేరింది. దాదాపు ప్రతి విషయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ మాటను విడిచి ఖురైష్ వాదనను అంగీకరించిరి. దైవాభీష్టం మేరకు తమ ఈ ప్రతిజ్ఞనను పూర్తి విశ్వసనీయతతో నెరవేర్చిరి. ఈ ఒప్పందపు రెండు ప్రతులు సిద్ధం చేయబడినవి. ఇరు పక్షాల తరపున అనేక గౌరవనీయులు సాక్ష్యులుగా దీనిపై సంతకం చేసిరి. ఒప్పందం తర్వాత సుహైల్ బిన్ అమర్ ఒప్పందపు ఒక ప్రతిని తీసుకొని మక్కాకు తిరిగి వెళ్లిపోయెను. రెండవ ప్రతి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఉండెను.

అనుచరుల (రజి) ఆందోళన ప్రస్తావన కూడ లభిస్తుంది. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పనిని ముగించుకున్న తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'లేచి తమ ఒంటెలను బలిదానం ఇచ్చి, తమ తలలు గీయించుకోండని' తమ అనుచరులతో అనిరి. అప్పుడు వారిలోని ఒక్కరు కూడ నిలబడలేదు. తుదకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇదే మాటను మూడు సార్లు చెప్పిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇందుకు చాలా బాధ కలిగింది. వారు సల్లల్లాహు అలైహి వసల్లం మౌనం దాల్చుతు తమ గుడారంలోకి వెళ్ళిరి. గుడారంలో ఉన్న చాలా తెలివైన మహిళ వారి సల్లల్లాహు అలైహి వసల్లం సతీమణి గౌ॥ హజ్రత్ ఉమ్మె సల్మ రజియల్లాహు అన్హా ఈ దృశ్యంను మొత్తం తిలకిస్తుండిరి. తమ గౌరవ, ప్రియమైన భర్తను చింతిస్తు లోపలికి వచ్చినట్లు చూసి, వారి ముఖములో ఆందోళన, చింతనను తెలుసుకొని అతి సానుభూతి, అభిమానంతో ఆమె ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు చింతించకండి, మీ అనుచరులు (రజి) అల్లాహ్ తఆలా కృపానుసారం అవిధేయులు కారు. కాని ఈ ఒప్పంద షరతుల వలన వారు చాలా బాధకు గురై ఆలోచించే స్థితిలో లేరు. కావున నా సలహా ఏమనగా మీరు సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఏమినుయు చెప్పకుండా మౌనంగా బయటికి వెళ్ళి తమ పశువును బలిదానం చేసి తమ తల వెంట్రుకలను గీసుకోండి. అనంతరం మీ అనుచరులు తమంతట తామే మిమ్ములను అనుసరిస్తారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ సలహా నచ్చినందున వారు సల్లల్లాహు అలైహి వసల్లం దీనిని ఆచరించిరి. అనుచరులు ఈ దృశ్యంను చూడగానే ఒక్కసారిగా నిలబడి పిచ్చితనంతో తమ పశువులను బలిదానం చేయడం మొదలు పెట్టి ఒకరు మరొకరి తల గీయసాగిరి.

హుదైబియాలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 19 రోజులు 20 రాత్రులు బస చేసినట్లు తెలుస్తుంది. తిరుగు ప్రయాణంలో ఉస్ఫాన్ సమీపాన కురుల్ ఘమీమ్‌నకు చేరుకున్నప్పుడు చీకటి పడెను. అక్కడ ప్రకటన చేయించి, అనుచరులను సమావేశపర్చి ఇట్లనిరి. నేటి రాత్రి నాపై ఒక అధ్యాయం (అల్ ఫతహ్ అధ్యాయం) అవతరించినది. ఇది ప్రపంచంలోని అన్నిటికంటే నాకు ప్రియమైనది. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తులు (ఫతహ్ అధ్యాయంలోని 2 నుండి 4 మరియు 28వ సూక్తులను) వినిపించినప్పుడు అప్పటికి కొందరు అనుచరుల (రజి) హృదయాలలో అసంతృప్తి మిగిలి ఉన్నందున వారిట్లు ఆశ్చర్యానికి లోనైరి. మేము బాహ్యంగా విఫలమై తిరిగి వెళ్తున్నాము. కాని దేవుడు మాకు విజయ శుభాకాంక్షలు తెలుపుతున్నాడు. తొందరపాటు గల కొందరు అనుచరులు (రజి) మనం ఖానా కాబా ప్రదక్షిణ చేయకుండా తిరిగి వెళ్లుట విజయమా? అని అన్నారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్ర అసంతృప్తిని వ్యక్తపరిచారు. ఒక సంక్షిప్త ఉపన్యాసంలో ఎంతో ఉద్రేకంతో ఇట్లన్నారు. ఇదెంతో అవివేక విమర్శ.

మనకు వ్యతిరేకంగా యుద్ధ మైదానంలో దిగిన ఖురైష్‌లు స్వయంగా యుద్ధంను వీడి శాంతి ఒప్పందం కుదుర్చుకున్నారు. వచ్చే సంవత్సరం మన కొరకు మక్కా తలుపులను తెరుచుటకు వాగ్దానం చేశారు. మనం మక్కా వాసుల కుట్రల నుండి మోక్షం పొంది భవిష్యత్తులో విజయాల సువాసనం పొందుతు శాంతియుతంగా తిరిగి వెళ్తున్నాము. నిశ్చయంగా ఇదొక అద్భుతమైన విజయం. ఇదే ఖురైష్‌లు ఏ విధంగా ఉహద్, అహ్‌జాబ్ యుద్ధాలలో ఏ విధంగా మీకు వ్యతిరేకంగా దూసుకొచ్చిన దృశ్యాలను మీరు మరచిపోయారా! ఈ ప్రపంచం విశాలమైనను మీ కొరకు చాలా ఇరుకుగా మారెను. మీ కండ్లు లొట్టలు పోయెను. కాలేయం నోటికి వస్తుండెను. కాని నేడు అదే ఖురైష్‌లు మీతో శాంతి ఒప్పందాన్ని కుదుర్చు కుంటున్నారు. అనుచరులు (రజి) ఇట్లు వేడుకొనిరి. ఏ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మేము అర్థం చేసుకున్నాము, మేము అర్థం చేసుకున్నాము, మీరు ఎంత దూరదృష్టితో ఆలోచించారో మేము ఆలోచించలేకపోయాం.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. హుదైబియా సంఘటనను అల్లాహ్ తఆలా ఫత్హె ముబీన్ (స్పష్టమైన విజయం)గా పేర్కొని ఇట్లనెను. اِنَّا فَتَحۡنَا لَکَ فَتۡحًا مُّبِیۡنًا ఆ విజయంను అధిక అనుచరులు (రజి) అర్థం చేసుకోలేక పోయిరి. వాస్తవానికి కొందరు దాంబికులు మార్గభ్రష్టులు కూడ అయిరి. కాని అది నిజంగానే స్పష్టమైన విజయంగా ఉండెను. కాని దాని ఫలితాలు చాలా దూరదృష్టి కలిగి ఉండెను.

అల్లామా బలాజరీ (రహ్మ) ఇట్లు వ్రాశారు. శాంతి ఒప్పందపు ఫలితాలు, పరిణామాలు వెలు వడినవి. చివరికి మక్కా విజయం సంభవించెను. తద్వారా మక్కా ప్రజలందరు తండోపతండాలుగా ఇస్లాంలో చేరసాగిరి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. హుదైబియా శాంతి ఒప్పంద పవిత్ర ఫలితాలలలో ఒకటి ఏమనగా ప్రజలు వారి సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రావడం మొదలైరి. ప్రజలు వారి (స) మాటలను విని వందలాది మంది ఇస్లాంలో చేరారు.

మిగతా విషయాలను తర్వాత ప్రస్తావింతునని హుజూరె అన్వర్ ముగింపున తెలిపిరి.

اَلۡحَمۡدُ لِلّٰہِ نَحۡمَدُہٗ وَنَسۡتَعِیۡنُہٗ وَنَسۡتَغۡفِرُہٗ وَنُؤۡمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیۡہِ۔ وَنَعُوۡذُ بِاللّٰہِ مِنۡ شُرُوۡرِ اَنۡفُسِنَا وَمِنۡ سَیِّئَاتِ اَعۡمَالِنَا۔ مَنۡ یَّھۡدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنۡ یُّضۡلِلۡہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشۡھَدُ اَنۡ لَّاۤ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشۡھَدُ اَنَّ مُحَمَّدًا عَبۡدُہٗ وَرَسُوۡلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاۡمُرُ بِالۡعَدۡلِ وَالۡاِحۡسَانِ وَاِیۡتَآءِ ذِی الۡقُرۡبٰی وَیَنۡھٰی عَنِ الۡفَحۡشَآءِ وَالۡمُنۡکَرِ وَالۡبَغۡیِ۔ یَعِظُکُمۡ لَعَلَّکُمۡ تَذَکَّرُوۡنَ۔ اُذۡکُرُوا اللّٰہَ یَذۡکُرۡکُمۡ وَادۡعُوۡہُ یَسۡتَجِبۡ لَکُمۡ وَلَذِکۡرُ اللّٰہِ اَکۡبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*